ఆంధ్రప్రభ వార పత్రిక, మే 3, 1998

"సినీ రంగం శ్రీకృష్ణుడైతే ఆమె ఒక గోపిక. ఒకసారి దాసోహమన్నాక పదహారువేల మందిలో ఒకతె అవుతుందో, అష్టభార్యల స్థాయికి ఎదుగుతుందో అదామె అదృష్టం-"

# భార్యామణి - తారామణి

మంచి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకున్న శ్రీనివాసు ఓ మంచి అమ్మాయిని చూసి పెళ్ళిచేసుకుందామనుకున్నాడు. ఆ ప్రయత్నంలో ఓ పల్లెటూరు వెళ్ళాడు. ప్రతిమను చూశాడు.

ఆధునిక భావాలున్న శ్రీనివాసు ప్రతిమను చూడటానికి పెళ్ళిచూపుల పేరుతో కాక, చుట్టపుచూపుగా వెళ్ళాడు.

ప్రతిమ సుమారైన అందగత్తె. వయసుకు తగ్గ ఒంపుసొంపులతో ప్రాణం పోసుకున్న శిలాప్రతిమలా ఉన్న ఆమెలో శ్రీనివాసుకు ప్రత్యేకంగా నచ్చిన విశేషం అమాయకత్వం. అది ఆమె మాటల్లోనూ, చేతల్లోనూ మాత్రమే కాక, కళ్ళద్వారా ముఖంలో కూడా ప్రతిఫలించడంతో అతడు తన జీవితభాగస్వామి దొరికినట్లే భావించాడు.

ఒక సినీ నిర్మాత తనకు తానుగా వచ్చి అడిగి ప్రతిమను పెళ్ళిచేసుకుంటాడని ఎవరూ ఊహించరు కదా! అందుకని ప్రతిమ శ్రీనివాసు దగ్గర సిగ్గులొలకబోయలేదు. కన్నవారూ ఆమెను ప్రత్యేకంగా ప్రదర్శించలేదు. ప్రతిమ మాత్రం అతడిని సినీరంగానికి సంబంధించిన ఎన్నో ప్రశ్నలు వేస్తూ తన కుతూహలాన్ని ప్రదర్శించింది.

శ్రీనివాసు ఆమె ప్రశ్నలకు ఓపికగా సమాధానమిస్తూ, "నీకు సినీరంగమంటే ఇంత ఆసక్తి ఎందుకు?" అన్నాడు.

ప్రతిమ తడుముకోకుండా, "సినిమాల్లో హీరోయిన్ కావాలని నా కోరిక. తారామణిగా ఓ వెలుగు వెలగాలని నా కల!" అంది.

శ్రీనివాసు నవ్వాపుకోలేకపోయాడు. ఆపుకోగలిగాక, "సినీరంగమంతా మాయ, మర్మం. అవి బొత్తిగా తెలియని నీ వంటి అమాయకురాలికి ఇలాంటి కోరిక తగదు!" అని మందలించాడు.

ప్రతిమ చిన్నబుచ్చుకుని, "హీరోయిన్ కాతగ్గ అందం నాకు లేదా?" అనడిగింది.

"నీ అందం అమాయకత్వం వల్ల వచ్చింది. ఆ అందం ఏ ఆడదానికైనా అపురూపమైన వరం. సినీరంగం ఆ వరాన్ని శాపంగా మారుస్తుంది...." అంటూ శ్రీనివాసు ఆమెను హెచ్చరించాడు.

"తెరమీద తారలందరూ నాకు అమాయకంగానే కనపడతారు!" అంది ప్రతిమ అనంగీకార సూచనగా తలాడిస్తూ.

"ఆ అమాయకత్వం నటన. దాని వెనుక ఉన్నది డబ్బుకోసం తపన. వయసున్నంతకాలం నటించి వయసుతోపాటు అన్నీ పోగొట్టుకుని చివరకు తోడుకోసం తపించి అసంతృప్తితో బాధపడుతూ, సంతృప్తిని నటిస్తూ జీవితకాలం నటీమణిగానే మిగిలిపోయే తారామణుల జీవితం నీకు వద్దు! ఓ మంచి వరుణ్ణి పెళ్ళిచేసుకుని హాయిగా జీవితం గడుపు. ఎందుకంటే జీవితం నటించడానికి కాదు, అనుభవానికి!" అన్నాడు శ్రీనివాసు.

"ఈ మాటలు అందరూ చెప్పేవే! కానీ అవకాశం వస్తే ఏ ఆడపిల్లా హీరోయిన్ ఛాన్స్ వదులుకోదు. పెళ్ళయిన ఆడపిల్లకు హీరోయిన్ అయ్యే ఛాన్సు ఉండదట! అందుకే నేను ఇప్పట్లో పెళ్ళి చేసుకోదలుచుకోలేదు!" అంది ప్రతిమ.

శ్రీనివాసు ఆమె కళ్ళలోని అమాయకత్వానికి ముగ్ధుడవుతూ, "సినీ తార కావడం అంత సులభం కాదు. చాలా పెద్ద పెద్ద త్యాగాలే చేయాలి!" అన్నాడు బెదిరింపుగా. అతడి గొంతులోని ధ్వనినిబట్టి త్యాగమంటే ఏమిటో ఎంతటి అమాయకులకైనా అర్థమవుతుంది.

"తార కావడమే నాకు ముఖ్యం. ఏ త్యాగానికైనా నేను సిద్ధం!"

ఈ మాటలన్నది ప్రతిమేనా అని శ్రీనివాసు ఆమెవంక తెల్లబోయి చూశాడు. అయితే ఆమె కళ్ళల్లో అమాయకత్వం ఏ మాత్రం చెక్కు చెదరకపోవడం చూసి, "అయ్యో, ఈ పిల్లను సినీరంగానికి బలికాకుండా నేనే కాపాడాలి!" అనుకున్నాడు. వెంటనే, "నేను నిన్ను నా చిత్రంలో బుక్ చేస్తాను. నాతో వచ్చేస్తావా?" అన్నాడు.

"వచ్చేస్తాను. మీరేం చెబితే అది చేస్తాను. అందుకు అవసరమైతే ఈ ప్రపంచాన్నే ఎదిరిస్తాను!" అంది ప్రతిమ

"నువ్వు చెప్పావు, బాగానే ఉంది. కానీ నాకు నమ్మకం కలగాలిగా! అందుకు ఈ రాత్రి నాతో ఏకాంతంగా గడపాలి. ఇష్టమేనా?"

ప్రతిమ కలవరపడుతుందనీ, పెద్దగా గొడవ చేస్తుందనీ, లేకపోతే కనీసం ఏడుస్తుందనీ శ్రీనివాసు అనుకున్నాడు. కానీ ఆమె అది ఎంతో సహజమైన విషయమని తెలిసినట్లుగా, "ఊఁ" అంది సింపుల్‌గా.

అపుడు శ్రీనివాసే కలవరపడి, "ఏకాంతంలో నువ్వేం పోగొట్టుకుంటావో తెలుసా?" అని, "బహుశా ఇలాంటి ఏకాంతం ఇదే మొదటిసారి కాదేమోలే!" అన్నాడు హేళనగా.

ప్రతిమ దానికీ చలించలేదు. "సినిమా ఛాన్స్ కోసం కలలు కంటున్నాను. మీ వంటి నిర్మాత పరిచయం లభించడం నా మహద్భాగ్యం. వచ్చిన అవకాశాన్ని పోగొట్టు

కోలేను. మిమ్మల్ని ఇంప్రెస్ చేయడమే నా లక్ష్యం! మీతో ఏకాంతంలో నేనేం పోగొట్టుకుంటానో నాకు తెలియదు. నేను మాత్రం సినిమా ఛాన్స్ పోగొట్టుకోలేను. అది దొరికితే ఏం పోగొట్టుకున్నా బాధపడను!"

అప్పటికి శ్రీనివాసుకామె పూర్తిగా అర్థమైంది. సినీరంగం శ్రీకృష్ణుడైతే, ఆమె ఒక గోపిక. ఒకసారి దాసోహమన్నాక పదహారువేలమందిలో ఒకతె అవుతుందో, అష్టభార్యల స్థాయికి ఎదుగుతుందో అదామె అదృష్టం. దాసోహమనడానికి మాత్రం ఆమె సిద్ధంగా వుంది.

ఆరోజు అర్ధరాత్రిపూట ఇంటిల్లిపాదీ మంచి నిద్రలో ఉన్న సమయంలో ఆమె వెళ్ళి అతణ్ణి ఏకాంతంగా కలుసుకుంది. ఆమె తెగువకు అతడాశ్చర్యపోయాడు. అతడి మనసు చలించింది. కానీ ఆమె కళ్ళల్లోని అమాయకత్వం అతడి ముందడుగుకు ప్రతిబంధకమైంది. కాబోయే భార్యతో అనుభవాన్ని తొలిరేయికి వాయిదా వేయాలని అతడు గట్టిగా నిర్ణయించుకుని, "నేను నిన్ను పెళ్ళిచేసుకుంటాను. ఇష్టమేనా?" అన్నాడు.

"మరి నన్ను హీరోయిన్ చేస్తారా?" అందామె వెంటనే.

అందని ఆడది మగాణ్ణి అదుపు చేస్తుంది. అందిన ఆడది మగాడి అదుపులో ఉంటుంది. ఆ నమ్మకంతో శ్రీనివాసు ప్రతిమను పెళ్ళిచేసుకోవాలనుకున్నాడు. ఆమె హీరోయిన్‌ని చేస్తారా? అంటే, ఊఁ అన్నాడు.

వాళ్ళ పెళ్ళి జరిగిపోయింది.

"మన పెళ్ళయి ఏడాదయింది. ఈ ఏడాదిలో మీరు రెండు హిట్ సినిమాలు తీశారు. ఇద్దరు కొత్త హీరోయిన్లను పరిచయం చేశారు. నా పని మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లే ఉంది!" అంది ప్రతిమ భర్తతో ఒకరోజున.

శ్రీనివాసుకి ఏం చెప్పాలో తెలియలేదు.

ప్రతిమ అతడికంటే పదేళ్ళు చిన్నది. ఇప్పుడామెకు పంతొమ్మిదేళ్ళు. ఒక ఏడాదిపాటు సంసార జీవితం గడిపితే ఆమె ఆలోచనలు మారతాయనుకున్నాడు. కానీ ఇప్పట్లో ఆమెకు పిల్లతల్లి అయ్యే ఉద్దేశ్యం కూడా లేదు. పైగా శరీరాన్ని నాజూగ్గా ఉంచుకోవడానికి ఆహార నియమాలు పాటిస్తూ వ్యాయామం చేస్తూ ఈ ఏడాదిలో చక్కటి మోడల్‌లా తయారైంది. ఎన్ని చేసినా ఆమె కళ్ళలో చెదరని అమాయకత్వం శ్రీనివాసులో పట్టుదలను పెంచుతోంది - ఆ అమాయకత్వం సినీరంగానికి బలికాకూడదని!

అంతకాలం ప్రతిమ సినీరంగానికి దూరంగా ఉంటూ అదేదో రంగుల ప్రపంచమనే భావనలో ఉండవచ్చు. అందుకని ఈ ఏడాదిలోనూ అతడామెకు సినీరంగం నిజస్వరూపాన్ని చాలా దగ్గర్నుంచి పరిచయం చేశాడు.

నిజానికి సినీరంగంలో ఏముంది?

బూతు, దోపిడీ, హిపోక్రసీ, వెన్నుపోటు...

ప్రతిమకు అన్నీ అర్థమవుతున్నాయి.

అర్థంకానివి శ్రీనివాసు వివరించి చెబుతున్నాడు. అయినా ఆమెకు తార కావాలన్న

కొందరు దగ్గర స్నేహితులవుతూంటారు.

సినీరంగంలో శత్రువుకీ, మిత్రుడికీ తేడా తెలియదు కాబట్టి శ్రీనివాసు చక్రపాణి ఆల్బం చూసిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. అపుడు వాళ్ళిద్దరూ ఆ ఫొటోల్లోని ఆడవాళ్ళ గురించి చౌకబారు జోక్స్ కూడా వేసుకున్నారు.

ప్రతిమ చక్రపాణిని కలుసుకుంటోందని ధృవపడగానే శ్రీనివాసు చక్రపాణిని కలుసుకున్నాడు. ఆల్బం చూస్తానన్నాడు. చూశాడు.

అందులో ప్రతిమ ఉంది.

ఒక ఆడది భర్తముందు మాత్రమే అటువంటి భంగిమను చూపగలదేమో కానీ ఏ భర్తా తన భార్యను అటువంటి భంగిమలో ఛాయాచిత్రంగా ఉంచాలనుకోడు. అరమోడ్పు కళ్ళతో ఉన్న కారణంగా శ్రీనివాసుకామె కళ్ళల్లో అమాయకత్వం ఉందో, లేదో తెలియలేదు.

చక్రపాణి గర్వంగా నవ్వుతున్నాడు. శ్రీనివాసు అతడినేమీ అనలేదు. తన బంగారం మంచిది కానప్పుడు అతడినని ఏం లాభం?

శ్రీనివాసు ఇంటికెళ్ళి ప్రతిమను పిలిచి "నువ్వు చక్రపాణిని కలుసుకున్నావా?" అన్నాడు.

"ఊఁ" అంది ప్రతిమ నిర్భయంగా.

"నీకు నేనేం తక్కువ చేశానని?" అన్నాడతడు ఉక్రోషంగా.

"నాకు సినిమా ఛాన్సు ఇస్తానన్నాడు. అందుకని కలుసుకున్నాను. ఇందులో మిమ్మల్ని తక్కువ చేయడం ఏముంది?" తాపీగా అంది ప్రతిమ.

"ఈ పత్రిక చూడు!" అంటూ శ్రీనివాసు ఓ పేపర్ని ఆమె మీదకి విసిరాడు.

అది ఆమె చూసి, "ఇన్నేళ్ళుగా ఈ ఫీల్డులో ఉంటున్నారు. మీరిది నమ్మారా?" అంది.

"కానీ నేను ఆ చక్రపాణి దగ్గర నీ నగ్నచిత్రం చూశాను!" అన్నాడు శ్రీనివాసు తనకు వేరే ఋజువు అవసరం లేనట్లుగా.

అంతవరకూ నిబ్బరంగా ఉన్న ప్రతిమ షాక్ తిన్నట్లయిపోయింది. ఆమె ఏడుస్తూ, "నేను చక్రపాణి దగ్గరకు వెళ్ళాను. నేను చక్కని నటినని మెచ్చుకున్నాడు. తన తదుపరిచిత్రంలో సరిగ్గా నాకు తగిన పాత్ర సిద్ధంగా ఉందన్నాడు. స్క్రీన్ టెస్ట్ అంటూ రెండు మూడుసార్లు కెమెరాముందు డైలాగ్స్ చెప్పించుకుని శభాష్ అన్నాడు. ఏదో స్క్రిప్టు చూపించి నా అభిప్రాయమడిగాడు. మర్యాదస్తుడనుకున్నాను. ఒకరోజు పడకగదికి పిలిచాడు. చాచి లెంపకాయ కొట్టాను. అప్పుడు నా కాళ్ళు పట్టుకుని కనీసం నగ్నంగా ఫొటో తియ్యనియ్యమన్నాడు. ఎడంకాలితో తన్ని ఇంటికి వచ్చేశాను. మళ్ళీ వాణ్ణి కలవలేదు. రెండ్రోజులక్రితం ఫోన్ చేసి నన్ను బెదిరించాడు - నా కాపురంలో నిప్పులు పోస్తానని! అంటే, అన్నంత పనీ చేశాడన్నమాట!" అంది.

శ్రీనివాసు చిరాగ్గా, "సినిమాల్లో చేరడానికి ఏమైనా చేస్తానని పెళ్ళికి ముందే

చెప్పావు..." అని ఏదో అనబోతుంటే.

ప్రతిమ ముక్కు చీదింది. అవన్నీ పెళ్ళికి ముందు మాటలంది. భారత స్త్రీకి వివాహం జరిగాక భర్తే సర్వస్వం అంది. భర్త అనుమతి లేకుండా తను ఏ పనీ చేయనంది. తను నటినని ఋజువు చేసుకుంటానని భర్తకు చెప్పాకనే చక్రపాణి వద్దకు వెళ్ళానంది. భర్తకు తనమీద అనుమానముంటే ప్రాణాలు తీసుకుంటానంది. తనకు సీత, సావిత్రి, అనసూయ - వీళ్ళంతా ఆదర్శమంది.

"మరి ఆ ఫొటో?" అన్నాడు శ్రీనివాసు.

"మీ సినిమావాళ్ళు ఎన్ని మాయలైనా చేయగలరు. ఆ ఫొటో ఏమిటో, ఎలా వచ్చిందో నాకేం తెలుసు? నన్ను పరీక్షించడానికి మీరే ఆ ఫొటో కథ అల్లుతున్నారని నా అనుమానం. నా అనుమానం నిజం కదూ!" అంది ప్రతిమ ఆశగా.

శ్రీనివాసు స్వయానా ప్రతిమకు భర్త. చక్రపాణి ఆల్బంలో చూసిన ఫొటో ప్రతిమదవునో, కాదో అతడికి తెలియదా? కానీ ప్రతిమ....

అప్పుడతడామె కళ్ళవంక చూశాడు. వాటిలో తిరుగులేని అమాయకత్వం అతణ్ణి కదిలించింది.

"ఏమండీ! నేనింక సినిమా హీరోయిన్ కావాలన్న ఆలోచనకు స్వస్తి చెప్పాను. మీరు కోరిన విధంగా ఓ ఏడాదిలో మీ బిడ్డకు తల్లినవుతాను. కానీ నామీద ఇలా అపవాదులు వేయకండి!" అంటూ భోరుమందామె.

ఆమె ఏడుస్తోంది. అది నటన అని శ్రీనివాసుకు ఖచ్చితంగా తెలుసు. కానీ ఆమెను చూస్తుంటే నటన అనాలని స్ఫురించను కూడా లేదు. అప్పటికతడేమీ మాట్లాడలేదు.

శ్రీనివాసు తన కొత్త చిత్రంలో ప్రతిమ హీరోయిన్‌గా ఎన్నుకున్నాడు.

✦ ✦ ✦